:: “సుందరకాండ పఠనం” - కార్యక్రమ ప్రారంభంలో ... :: (05.10.2020)

**01.** పల్లవి : ఏమి మందు కద్దే ఇంతులాల - ఈ !
రామకు తిరుపతి రాముడే మందు !! !! ఏమి !!

**02.** చరణం : వెలసేటి విరహాన వేగెటి ఇంతికి !
చెలియలాల ఏమిసేతమే !
చలివేడి వలపుల చవి గన్న ఈపెకు !
వలపించిన తన వరుడే మందు !! !! ఏమి !!

**03.** చరణం : పొదిగొన్న తమకాన పొరలెటి కాంతకు !
చెదరక మనమేమి సేతమే !
ఉదుటు కోరికల ఒనరెటి ఈపెకు !
మదిలోపలి తన మగడే మందు !! !! ఏమి !!

**04.** చరణం : పొల్లవోని యాస పొరలెటి మగువకు !
చెల్లబో మనమేమి సేతమే !
కొల్లగా రతి నింతిగూడినా డీపెకు !
నల్లని శ్రీ వేంకటనాధుడే మందు !! !! ఏమి !!

\- - -